# S-26-A

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)

## సాంఘికశాస్త్రం

**(తెలుగు మాధ్యమం)**

**పార్టు - ఎ & బి**

తరగతి : 9 (గరిష్ఠ మార్కులు: 80) సమయం: 2.45 గం॥

విద్యార్థులకు సూచనలు :

1. ప్రశ్నాపత్రంలో (పార్ట్ ఎ , బి) రెండు విభాగాలుంటాయి.
2. పరీక్ష ప్రారంభంలోనే పార్ట్ - ఎ తో పాటు పార్ట్ - బి పేపరు కూడా ఇవ్వబడుతుంది.
3. ప్రశ్నపత్రము (పార్ట్ ఎ & బి) చదువుకోవడానికి 15ని.లు జవాబులు రాయడానికి 2.30ని సమయం ఉంటుంది.
4. పార్ట్-ఎ లోని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రంలోనే రాయాలి. పార్ట్-బి లో ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్న పత్రంలోనే రాయాలి.
5. పార్టు - ఎ లో మూడు సెక్షన్లు ఉంటాయి.
6. అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయాలి.
7. సమాధానాలు స్పష్టంగా రాయాలి.
8. సెక్షన్-3 లో మాత్రమే అంతర్గత ఎంపిక ఉంటుంది.

మార్కులు : 60 **పార్టు - A** సమయం: 2 గం॥

### సెక్షన్ - I

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. $4 \times 2 = 8$ మా ॥

2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు.

1. పాంథల్సా అనగానేమి ?
2. మతాధికారి అనగానేమి ? (లేక) మత గురువులు అనగానేమి ?
3. రిపబ్లిక్ అనగానేమి ?
4. గ్లోబుపై గీయబడిన ఏవైనా నాలుగు ముఖ్యమైన అక్షాంశాల పేర్లు వ్రాయండి.

### సెక్షన్ - II

గమనిక : 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. $5 \times 4 = 20$ మా ॥

2. ప్రతి ప్రశ్నకు 4 మార్కులు.

5. "భూమి అంతర్గత నిర్మాణం" : మనం నివసిస్తున్న భూమి లోపల ఎలా ఉంటుందో చూద్దాం. భూమి లోపలి పొరల్లోకి చూస్తే అది ఏర్పడిన తొలి రోజుల నాటి మూలాలు అర్థమవుతాయి.

P.T.O

అనేక సంవత్సరాలు శాస్త్రీయ పరిశోధనలు, గణాంకాల విశ్లేషణలో భూమి లోపలి పొరలను అర్థం చేసుకోగలిగాం. దీనికి కారణం భూమి కేంద్రం 6000 కిలోమీటర్ల పైన ఉంటే మనం తవ్విన లోతైన గనులు కొన్ని కొలోమీటర్లకు మించి ఉండవు".

ప్రశ్న : భూమి ఇప్పటికి క్రియాశీలంగా ఉందని మీరు ఎలా చెప్పగలరు ?

6. మహాసముద్రాలు మానవులకు ఎలా ఉపయోగపడుతున్నాయి ?
7. క్రింది ఇవ్వబడిన పట్టికలో సరియైన వాటిని అమర్చండి.

భూస్వరూపాలు : పుట్టగొడుగు రాయి, సముద్రపు తోరణాలు, దుముతు మడుగు, 'U' ఆకారపు లోయలు.

| క్రమసంఖ్య | కారకాలు/ప్రక్రియలు | భూస్వరూపాలు |
|---|---|---|
| 1. | నీటి ప్రక్రియ | |
| 2. | హిమనీ నదాల ప్రక్రియ | |
| 3. | గాలి ప్రభావం | |
| 4. | అలల ప్రభావం | |

8. బైబిలును ముద్రించడం ద్వారా దేవుడు, చర్చిపై భావనలు ఎలా ప్రభావితం అయ్యాయి?
9. మధ్య తరగతి అంటే మీరు ఎలా అర్థం చేసుకున్నారు ? అది యూరపులో ఎలా ఏర్పడింది?

## సెక్షన్ - III

**గమనిక : 1. అన్ని ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.** **4 × 8 = 32 మా ॥**

**2. ప్రతి ప్రశ్నకు అంతర్గత ఎంపిక కలదు. వాటినుండి ఒకటి ఎంపిక చేసుకొని వ్రాయండి.**

**3. ప్రతి ప్రశ్నకు 8 మార్కులు.**

10. A) జలచక్రంలోని దశలను వివరించండి.

(లేదా)

B) "ముద్రించబడిన పుస్తకాలు మన జీవితాలలో ఇంకా ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయి" అన్న వాక్యంతో మీరు ఏకీభవిస్తారా ? మీ సమాధానానికి కారణాలు తెలపండి.

భూచలనాల ఫలితాలను వివరించండి.

11. A) ఎడారుల విస్తరణకు మానవ జీవన విధానం ఏ విధంగా కారణమవుతుంది ?

(లేదా)

B) 'ప్రాతినిధ్యం లేకుండా పన్నులు లేవు' అన్న నినాదాన్ని అమెరికా వలస రాష్ట్రాలు లేవనెత్తటానికి కారణాలు ఏమిటి ?

12. A) ఫ్రెంచి సమాజంలోని ఎస్టేటులు

మొదటి ఎస్టేట్

మతాధిపతులు

↓

రెండవ ఎస్టేట్

కులీన వర్గం

↓

మూడవ ఎస్టేట్

పెద్ద వ్యాపారులు, వాణిజ్యవేత్తలు, న్యాయస్థాన అధికారులు, న్యాయవాదులు

రైతులు, చేతివృత్తి కళాకారులు

చిన్న రైతులు, భూమి లేని కూలీలు, సేవకులు

ప్రశ్న : పై పట్టిక చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

1. ఫ్రెంచి సమాజంలో ఎన్ని ఎస్టేటులు ఉన్నాయి ?
2. ఫ్రెంచి సమాజంలో ఉన్నతమైన ఎస్టేట్ ఏది ?
3. మూడవ ఎస్టేటులో ధనికమైన వారు ఎవరు ?
4. ఫ్రెంచి సమాజంలో ఏ ఎస్టేట్ వారు మాత్రమే పన్నులు చెల్లిస్తారు ?

(లేదా)

B)

| ర్యాంకు | మహాసముద్రం | వివరాలు |
|---|---|---|
| 1. | పసిఫిక్ మహాసముద్రం | అమెరికా నుంచి ఆసియా, ఓషియానా (ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, పపువా, న్యూగినియా)లను వేరుచేస్తుంది. |
| 2. | అట్లాంటిక్ మహాసముద్రం | అమెరికా నుంచి యూరపు, ఆఫ్రికాలను వేరుచేస్తుంది. |
| 3. | హిందూ మహాసముద్రం | దక్షిణ ఆసియా తీరాలను తాకుతుంది. ఆఫ్రికా, ఆస్ట్రేలియాలను విడదీస్తోంది. |
| 4. | అంటార్కిటిక్ మహాసముద్రం (దక్షిణ మహాసముద్రం) | అంటార్కిటికా ఖండాన్ని చుట్టి ఉంటుంది. పసిఫిక్, అట్లాంటిక్, హిందూ మహాసముద్రాల కొనసాగింపుగా ఒక్కొక్కసారి పేర్కొంటుంటారు. |
| 5. | ఆర్కిటిక్ మహాసముద్రం | ఒక్కొక్కసారి అట్లాంటిక్ మహాసముద్రంలో భాగంగా పరిగణిస్తారు. ఆర్కిటిక్ ప్రాంతంలో అధిక భాగం విస్తరించి ఉంటుంది. ఉత్తర అమెరికా, యురేషియా తీరాలను తాకుతుంది. |

ప్రశ్న : పై పట్టికను చదివి క్రింది ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి.

1. ఏ మహాసముద్రాన్ని దక్షిణ మహాసముద్రం అని పిలుస్తారు ?
2. ఏ మహాసముద్రం అమెరికాను యూరప్ మరియు ఆఫ్రికాలతో వేరుచేస్తుంది.
3. హిందూ మహాసముద్రం వేరు చేయబడుచున్న ఖండాలు ఏవి ?
4. ఓషియానా అనగానేమి ? (లేక) ఓషియాని క్రింద ఉన్న భూభాగాలు ఏవి ?


13. A) భారతదేశ పటంలో క్రింది వాటిని గుర్తించండి.

1. అరేబియా సముద్రం
2. హిమాలయ పర్వతాలు
3. హిమాచలప్రదేశ్ రాజధాని
4. ఆంధ్రప్రదేశ్ రాజధాని

(లేదా)

B) భారతదేశ పటంలో క్రింది వాటిని గుర్తించండి.

1. బంగాళాఖాతం
2. హిందూ మహాసముద్రం
3. పశ్చిమ బెంగాల్ రాజధాని
4. తమిళనాడు రాజధాని



Regd. No. | S-26-B | Marks :

# మధ్యంతర పరీక్షలు (2018 - 19)

## సాంఘికశాస్త్రం

(తెలుగు మాధ్యమం)

పార్టు - బి

తరగతి : 9 (గరిష్ఠ మార్కులు: 20) సమయం : 30 ని॥

విద్యార్థి పేరు : .............................. క్రమ సంఖ్య : ..............................

విద్యార్థులకు సూచనలు :

1. అడిగిన ప్రశ్నకు తగిన సమాధానం బ్రాకెట్లలో గుర్తించండి.
2. 'పార్ట్-బి' సమాధానాలు ఈ ప్రశ్నాపత్రంనందే వ్రాసి పార్ట్-ఎ సమాధాన పత్రమునకు జతచేసి ఇవ్వవలెను.
3. ప్రతి ప్రశ్నకు 1 మార్కు.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు వ్రాయండి. $20 \times 1 = 20$

14. ప్రతి ఒక్క కాలమండలములో ఎన్ని రేఖాంశాలు ఉంటాయి ? [ ]

ఎ) 12 బి) 15 సి) 18 డి) 20

15. క్రింది వాటిలో ద్వితీయ శ్రేణి భూస్వరూపాలు ఏమిటి ? [ ]

ఎ) ఖండాలు బి) సముద్రాలు సి) పర్వతాలు డి) ఇసుకదిబ్బలు

16. ఫ్యూజియామా అగ్నిపర్వతము ఏ దేశంలో ఉంది ? [ ]

ఎ) ఫ్రాన్స్ బి) ఇటలీ సి) జపాన్ డి) భారతదేశము

17. మహాసముద్రాల సాధారణ లవణీయత ఎంత ? [ ]

ఎ) 30% బి) 25% సి) 35% డి) 45%

18. క్రింది వారిలో ఎవరు 'ప్రయోగాల శిష్యుడు' అనే తన సంతకం చేశాడు ? [ ]

ఎ) న్యూటన్ బి) వెసాలియస్ సి) లియోనార్డో దావిన్సి డి) హార్వే

19. సూర్యుడి చుట్టూ తిరుగుతున్న అనేక గ్రహాలలో భూమి కూడా ఒకటని చెప్పినవారు. [ ]

ఎ) గెలీలియో బి) కోపర్నికస్ సి) టాలెమి డి) మెర్కేటర్

P.T.O

20. 'ప్రిన్సిపియా మాథెమాటికా' అనే గ్రంథాన్ని వ్రాసినవారు ? [ ]

ఎ) న్యూటన్ బి) వెసాలియస్ సి) ఎరాస్మస్ డి) డోనటెల్లో

21. మనిషి శరీరాన్ని కోసిన మొదటి వ్యక్తి ? [ ]

ఎ) న్యూటన్ బి) వెసాలియస్ సి) ఎరాస్మస్ డి) డోనటెల్లో

22. ప్రసిద్ధిగాంచిన 'మోనాలిసా' బొమ్మను గీసినవారు ? [ ]

ఎ) లియోనార్డో డావెన్సీ బి) థామస్ మోర్

సి) ఎరాస్మస్ డి) జాకబ్

23. 'సొసైటీ ఆఫ్ జీసస్'ని స్థాపించినవారు ? [ ]

ఎ) ఫెడల్ బి) జాకబ్

సి) ఇగ్నేషియస్ లయోలా డి) వెసాలియస్

24. 1453లో కానిస్టాంటినోపుల్‌ను ఆక్రమించినవారు ? [ ]

ఎ) తురుష్కులు బి) రోమన్లు సి) బ్రిటీష్‌వారు డి) డచ్చివారు

25. క్రింది వారిలో సరికాని జతను గుర్తించండి. [ ]

ఎ) ఫ్యూజియామా – జపాన్ బి) మౌంట్ వెసూవియస్ – ఇటలీ

సి) కొటోపాక్సి – ఈక్వెడార్ డి) నార్కొండమ్ – టాంజానియా

26. క్రింది వాటిలో నీటి ప్రభావం ద్వారా ఏర్పడే భూస్వరూపాలు [ ]

ఎ) 'V' ఆకారపు లోయలు బి) డెల్టాలు

సి) ఎ మరియు బి డి) పైవేవీకావు

27. భారతదేశంలో ఎత్తైన జలపాతము ? [ ]

ఎ) విక్టోరియా జలపాతం బి) ఏంజెల్స్

సి) జోగ్ జలపాతం డి) టుగేలా జలపాతం

28. మొక్కల నుంచి నీరు ఏ ప్రక్రియ ద్వారా వాతావరణంలోకి ప్రవేశిస్తుంది ? [ ]

ఎ) అవపాతము బి) ద్రవీభవనము

సి) భాష్పోత్సేకం డి) బాష్పీభవనం

29. అతిపెద్ద ఖండతీరపు అంచు కలిగిన మహాసముద్రము ? [ ]

ఎ) పసిఫిక్ బి) ఆర్కిటిక్

సి) అట్లాంటిక్ డి) హిందూ మహాసముద్రం

30. అతి తక్కువ లవణీయత కలిగిన ప్రదేశము? [ ]

ఎ) వాన్ సరస్సు బి) బాల్టిక్ సముద్రం

సి) మృతసముద్రం డి) మహాలవణ సరస్సు

31. ప్రపంచంలో అతి లోతైన అగాధము [ ]

ఎ) జావా బి) నేర్స్ సి) మెరియానా డి) పైవేవీకావు

32. 'సోషల్ కాంట్రాక్ట్' అనే పుస్తకాన్ని రచించినవారు ? [ ]

ఎ) రూసో బి) మాంటెస్క్యూ

సి) ప్లాటో డి) జాన్‌లాక్

33. 'ది స్పిరిట్ ఆఫ్ లాస్' అనే గ్రంథాన్ని రచించినవారు ? [ ]

ఎ) మాంటెస్క్యూ బి) ప్లాటో సి) రూసో డి) జాన్‌లాక్